MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం


సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | మంగళవారం 13 మే 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# ఆర్డీటీని కాపాడుకోవాలి



- విదేశాల నుంచి నిధులు రాకుండా కేంద్రం అడ్డుకోవడం అన్యాయం
- ఎఫ్‌సీఆర్ఏను వెంటనే రెన్యూవల్ చేయాలి
- మంచో ఫెర్రర్ సేవలను గుర్తుంచుకోవాలి
- అన్ని పక్షాలతో ఐక్య ఉద్యమం
- అఖిలపక్ష సమావేశంలో నేతల డిమాండ్
- త్వరలో అనంతపురంలో సంఘీభావ సదస్సు



**(అంకుశం, ప్రతినిధిఅమరావతి, మే 13):**
ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో కల్పతరువుగా ఉంటూ 56 ఏళు ్లగా పేదలకు అండగా ఉంటూ మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ)ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని అఖిలపక్ష నేతలు పేర్కొన్నారు. విదేశాల నుంచి నిధులు రాకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతూ ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్‌సీఆర్ఏ)ను కేంద్ర ప్రభుత్వం రెన్యూవల్ చేయకపోవడం అన్యాయం అన్నారు. 'ఆర్డీటీని కాపాడుకుందాం' అంశంపై మంగళవారం విజయవాడ దాసరిభవన్‌లో జన - మిగతా2లో







## పెద్దిరెడ్డి కుటుంబంపై క్రిమినల్ కేసులు నమోదుకు ఆదేశాలు

- వారి నుంచి అటవీ భూములను రక్షించని అధికారులపై కూడా చర్యలు
- అధికారులను ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**(అంకుశం, అమరావతి, మే 13):** వైఎస్సార్‌సీపీకి చెందిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం చిత్తూరు జిల్లాలో అటవీ, ప్రభుత్వ, బుగ్గ మఠం భూములను ఆక్రమణలపై వచ్చిన ఆరోపణలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ ఇచ్చిన నివేదిక మేరకు పెద్దిరెడ్డి కుటుంబంపై క్రిమినల్ కేసులు నమోదుకు చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. అటవీ భూముల అక్రమణలకు సంబంధించిన అంశాలపై ఆయన సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం చర్చించారు. అదేవిధంగా అటవీ భూములు ఆక్రమణకు గురికాకుండా నిర్లక్ష్యం వహించి, వాటిని సంరక్షించలేకపోయిన అధికారులపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఈ ఏడాది రూ.1.34 లక్ష కోట్ల ఆదాయం లక్ష్యంగా పని చేయాలి

- అంతర్జాతీయంగా ఎర్రచందనం విక్రయాలకు కమిటీ ఏర్పాటు
- ఆదాయార్జన శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు




**(అంకుశం, అమరావతి, మే 13):**
రాష్ట్ర ఆదాయం మరింతగా పెంచేందుకు ఉన్న అనుకూలతలు, వేగంగా వద్ధి చెందడానికి గల అవకాశాలపై ఆదాయార్జన శాఖలన్నీ లోతైన అధ్యయనం చేయాలని... అంతిమంగా రాష్ట్ర ఆదాయం భారీఎత్తున పెరిగేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. గడిచిన 30 ఏళ్ల ఆదాయ ఫలితాలను పరిశీలించి భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయం పెంచుకునేందుకు ఎలక్ట్రానిక్స్, ఐటీ, సేవల రంగాలు ఎక్కువగా దోహదం చేస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. మంగళవారం సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో శాఖల వారీ పురోగతిపై చర్చించారు. మరోవైపు బంగారం అత్యధికంగా కొనుగోలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ముందున్నప్పటికీ... పన్ను ఆదాయం ఆస్థాయిలో ఎందుకు లేదో అధికారులు దష్టి పెట్టాలని... పన్ను ఎగవేతలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల సమాచారంతో డేటా లేక్ ఏర్పాటు చేయాలని... ప్రతిశాఖకు ఏఐ బందం ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు ఏఐ టూల్ ద్వారా సేవలు అందించేలా వచ్చే రెండు, మూడు నెలల్లో ఏఐ ఆధారిత పన్నుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎర్రచందనం నిల్వలను అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించేలా కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వేల కోట్ల రూపాయల విలువైన ఎర్రచందనం మన రాష్ట్రానికి మాత్రమే సొంతమని... దీనిని విక్రయించడం ద్వారా పెద్దఎత్తున ఆదాయం ఆర్జించవచ్చున్నారు. రాష్ట్రంలో ఎన్ని టన్నుల ఎర్రచందనం నిల్వలు ఉన్నాయి...వాటి విలువ ఎంత అనేదానిపై కమిటీ స్పష్టమైన నివేదిక - మిగతా2లో


## మురళీ నాయక్ త్యాగానికి దేశం రుణపడి ఉంది

- జవాన్ కుటుంబానికి మాజీ సీఎం జగన్ పరామర్శ
- వైఎస్సార్‌సీపీ తరపున రూ.25 లక్షల ఆర్థికసాయం



**(అంకుశం, గోరంట్ల, మే 13):**
వీర జవాన్ మురళీ నాయక్ జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన త్యాగానికి ప్రజలంతా రుణపడి ఉండాలని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ కొనియాడారు. మంగళవారం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి గోరంట్ల మండలం కల్లితండాలో పర్యటించారు. 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా జమ్ముకశ్మీర్‌లో శత్రుమూకలను తుదముట్టిస్తూ వీరమరణం పొందిన జవాన్ ముడావత్ మురళీ నాయక్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. మురళి తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యం చెప్పారు. జవాన్ కుటుంబానికి వైయస్ఆర్‌సీపీ తరఫున రూ.25 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. అనంతరం వైయస్ జగన్ మీడియాతో మాట్లాడారు. చీవీర జవాను మురళీ నాయక్ జీవితం స్ఫూర్తి దాయకం. ఆయన త్యాగానికి ప్రజలంతా రుణపడి ఉండాలి. జవాను చనిపోతే రూ. 50 లక్షల రూపాయలు - మిగతా2లో

# ఆర్డీటీని కాపాడుకోవాలి






-మొదటిపేజీ తరువాయి

చైతన్య వేదిక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ,సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, సీనియర్ టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వై.ప్రభాకర చౌదరి, కాంగ్రెస్ పార్టీ నేత కొరివి వినయ్ కుమార్, జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ.. విన్సెంట్ ఫెర్రర్ 1969లో అనంతపురంలో ఆర్డీటీ ప్రారంభించినప్పటి నుంచి నేటి వరకు కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నారని, గ్రామీణ అభివృద్ధే ధ్యేయంగా లక్షలాది కుటుంబాలకు విద్యా, వైద్యం, తాగునీరు, వైజ్ఞానిక అభివద్ధి లాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గుర్తుచేశారు. బత్తులపల్లి ఆసుపత్రి కరోనా సమయంలో వేలాదిమందిని బతికించిందని, ప్రతిభ గల విద్యార్థులకు ఆర్డీటీ ఆర్థిక సహకారం అందిస్తోందన్నారు. విన్సెంట్ ఫెర్రర్ కుటుంబం స్పెయిన్ నుంచి వచ్చినప్పటికీ.. భారతీయ పౌరసత్వం తీసుకొని తన కుమారుడు మంచూ ఫెర్రర్ వెనకబడిన వర్గాల హిందూ మహిళని వివాహం చేసుకొని ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రాయలసీమ, తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో అత్యంత వెనుకబడిన సమాజాల అభ్యున్నతి కోసం ఈ సంస్థ లాభాపేక్ష లేకుండా పనిచేస్తోందని వివరించారు. విద్యా, ఆరోగ్యం, మహిళా సాధికారత, వ్యవసాయ అభివద్ధి, వికలాంగుల సంక్షేమం వంటి రంగాల్లో ఆర్డీటీ గణనీయమైన కషి చేసిందన్నారు. కేవలం వైద్య సేవలు కోసం సంవత్సరానికి రూ. 80కోట్లు ఖర్చు చేస్తూ..పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తోందన్నారు. ఆర్డీటీ సంస్థ తన కార్యక్రమాల నిర్వహణకుగాను విదేశీ సంస్థల నుంచి వచ్చే నిధులపై ఆధారపడుతోందని, ఈ నిధులు ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్(ఎఫ్ సీఆర్ఏ)కు లోబడి ఉంటాయని..కేంద్ర హోం శాఖ పరిధిలో ఉన్న ఈ యాక్ట్‌ను ఉపయోగించి ఇటీవల ఆర్డీటీ సంస్థ ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్‌ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. దీంతో విదేశీ నిధులు పూర్తిగా ఆగిపోయే ప్రమాదం ఏర్పడిరదని అన్నారు. ఈ అంశంపై ఇటీవల సీఎం చంద్రబాబును తమ పార్టీ బందం కలిసిన సందర్భంలో ఆయన దష్టికి తీసుకెళ్లగా, సానుకూలంగా స్పందించారని గుర్తుచేశారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒకవైపు విదేశీ పెట్టుబడులను ఆహ్వానిస్తూ మరోవైపు విదేశీ విరాళాలతో నడిచే సంస్థలను నిరోధించడం సహేతుకం కాదని, లౌకిక భావాలతో పేదరిక నిర్మూలన కోసం విదేశీ సంస్థల, వ్యక్తుల విరాళాలతో నడిచే సంస్థల పట్ల కేంద్ర ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబించడం దురదృష్టకరమన్నారు. టీడీపీ సీనియర్ నేత, మాజీ శాసనసభ్యులు వై. ప్రభాకర చౌదరి ప్రసంగిస్తూ ఆర్డీటీకి కుల, మతాలు లేవని, మదర్ థెరెస్సాను ఆదర్శంగా తీసుకుని అనంతపురం అభివద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంమిరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ 3,877 గ్రామాల్లో పనిచేస్తోందని, తెలంగాణలో నాగర్ కర్నూలు, నల్గొండ జిల్లాలో, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, కర్నూలు, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, కష్ణాజిల్లాలో సేవా కార్యక్రమాలతో విస్తరించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అక్కినేని వనజ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతకొరివి వినయ్ కుమార్, సాహితీవేత్త గోళ్ల నారాయణరావు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి అధ్యక్షులు పి.చంద్రానాయక్, ఏపీ గెజిటెడ్ ఆఫీసర్ల పూర్వ అధ్యక్షులు ఏవీ పటేల్, సీపీఐ విజయవాడ కార్యదర్శి కోటేశ్వరరావు తదితరులు పాల్గొని మాట్లాడారు.

ఆమోదించిన తీర్మానాలు

%-% ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ప్రతినిధుల బృందం కలిసి ఆర్డిటి సమస్యలను పరిష్కరించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరుతూ వినతిపత్రం అందించాలి.

%-% త్వరలో అనంతపురం నగరంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో ఆర్డిటి పరిరక్షణ కోసం సంఘీభావ సదస్సును నిర్వహించి, ఉద్యమ కార్యాచరణ ప్రకటించాలి.

%-% పార్లమెంటు జరిగే సమయంలో అన్ని రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల ప్రతినిధుల బృందం ఢిల్లీ వెళ్లి మన రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రుల సహకారంతో సంబంధిత హోం శాఖ అధికారులతో కలిసి వినతి పత్రం అందించాలి.

## మంచీ-చెడూ నేర్పితేనే
# మంచి పౌరులయ్యేది!

భావిభారత భవితవ్యాన్ని ఘనంగా ఆవిష్కరించంలో నేటి బాలలకు, విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మేధావులు, విద్యావంతులు తగిన మార్గ నిర్దేశం చేయాలి. ఎక్కడో జరిగిన అవాంఛనీయ సంఘటనలకు భయపడి, తమ పిల్లలు కూడా అదే బాటపడతారనే భయంతో, పిల్లల విషయంలో చూసీ చూడనట్లు వ్యవహరించడం వలన భవిష్యత్తులో జరిగే అనర్థాలు అత్యంత ప్రమాదకరంగా ఉం టాయి. అతి గారాబంతో పిల్లలను పెంచడం మంచిది కాదు. విద్యార్థుల విషయంలో తల్లిదండ్రులు అత్యంత జాగరూకతతో వ్యవహరించాలి. ఈ మధ్యకాలంలో చాలామంది విద్యార్థులను చూస్తున్నాం. ఫోన్ కొనివ్వలేదని, ల్యాప టాప్ చూడనివ్వలే దని, బాగా చదువుకోమంటున్నారని, మార్కులు సరిగా రాలేదని, తల్లిదండ్రులు మందలించారని, ప్రిన్స్‌పల్ తిట్టాడని, ఉపాధ్యాయుడు కొట్టాడని ఇలా వేర్వేరు కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారి గురించి వింటూనే ఉన్నాం. అడిగినవన్నీ కొనిచ్చి, అతి గారాబం చేయడం వలన, పొగడ్తలకు అలవాటుపడి, ఎప్పుడో ఒకసారి తల్లిదండ్రులు తిట్టినందుకు తీవ్రంగా మనస్తాపం చెంది, ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న నేటితరం బాలల, విద్యార్థుల మానసిక స్థితిని గురించి తల్లిదండ్రులు కూలంకషంగా అధ్యయనం చేయాలి. మంచి పని చేస్తే చిన్న ప్రశంస, చెడ్డ పని చేస్తే మందలించడం అవసరం. దాదాపు 5 సంవత్సరాల వయసు వచ్చే వరకు పిల్లలపై భారం మోపకూడదు. ఆటపాటలతో, మన వ్యవహారశైలితో వారికి ప్రేమాప్యాయతలను చవిచూపించాలి. చిన్నచిన్న కథలద్వారా, పాటలద్వారా వారికి లోకం గురించిన ప్రాథమిక అవగాహన కలిగించాలి. టివిలకు, మొబైల్ ఫోన్లకు పిల్లలను దూరంగా ఉంచాలి. పుస్తకాలలోని బొమ్మల ద్వారా జ్ఞానం వైపు దృష్టిని మళ్ళించాలి. స్పష్టమైన ఉచ్చారణ అలవాటు చేయాలి. నాట్యం, సంగీతం వైపు ఆసక్తి కలిగేలా చేయాలి.

కేవలం రెండు మూడు సంవత్సరాల వయసులోనే స్కేటింగ్, స్విమ్మింగ్ వంటి వాటి జోలికిపోవద్దు. 5 సంవత్సరాలు దాటిన తర్వాత పిల్లలకు వారి తప్పొప్పులను తెలియ చేసి, సన్మార్గంలో పెట్టడం అవసరం. అలాకాకుండా ఏం చేసినా పొగడుతూ, పెంచడం వలన పిల్లలు మనకు తెలియకుండానే ఒక కంఫర్ట్ అండ్ సెన్సిటివ్ జోన్‌లోకి వెళ్ళి పోతున్నారు. ఎండలోకి వెళ్ళనీయకుండా, వానకు తడవనీయకుండా, దుమ్ము ధూళి సోకనీయకుండా, ముట్టుకుంటే హాండ్ వ్యాష్ చేసుకునే విధంగా పెంచడం వలన పిల్లల్లో రోగనిరోధక శక్తితగ్గిపోతుంది. చేతులు కడుక్కోవాలి. కాని ఖరీదైన హ్యాండ్ వాష్‌తో కాదు. బలమైన ఆహారం పెట్టండి. చికెన్లు, మటన్లు, బిర్యానీలు తింటే బలమొస్తుందనే భ్రమను వీడండి. రోజూ ఒకే రకమైన తిండి పెట్టకండి. మెనూ మార్చండి. పిల్లలకు అన్ని రకాల పోషకాలు అందేటట్లు చూడండి. చిన్నప్పటి నుండే రుచిపచీ లేని ఆహారం పెట్టి పిల్లలను చప్పిడి కూటితో రుచికి దూరం చేయకండి. కెమికల్ ఫుడ్‌కు పిల్లలను దూరం ఉంచాలి. తల్లిదండ్రులకు, బంధువులకు, పెద్దలకు పిల్లలను దగ్గర చేయాలి. అప్పుడప్పుడూ గ్రామీణ వాతావరణాన్ని పిల్లలకు పరిచయం చేయడం. ప్రకృతి అందాలను పిల్లలను ఆస్వాదించనీయండి. పిల్లలకు చిన్నప్పటినుండే మంచి మంచి ప్రదేశాలను చూపించండి. మంచి వాతావరణంలో పెరిగేటట్లు చేయండి. తల్లిదండ్రులు పద్ధతిగా ఉంటే పిల్లలు కూడా పద్ధతిగా పెరుగుతారు. కుటుంబ వాతావరణం సరిగా లేకపోతే పిల్లల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుంది. ఆటపాటలతో, చదువు సంధ్యలతో, అందరితో కలివిడిగా ఉండేటట్టు పిల్లలను పెంచండి. మంచి చదువు, సంస్కారం, ఇతరులకు పెట్టే గుణం, మంచిని పంచే గుణం పిల్లలకు నేర్పండి. కుళ్ళు, కుతంత్రాలు, స్వార్థపూరిత మైన మనస్తత్వాలను విడనాడి, పిల్లలను సద్గుణాలతో పెంచండి. ఏ విత్తనం నాటితే అదే మొక్క మొలుస్తుంది. పిల్లల పెంపకం అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలోసాగాలి. పెద్దలను గౌరవించకపోవడం, తల్లిదండ్రులను పట్టించుకోకపోవడం, మేలుచేసిన వారికి కీడును తలపెట్టడం, కృతజ్ఞత మరచి ప్రవర్తించడం, స్వార్థం పతాక స్థాయికి చేరడం నేటి సమాజంలో చూస్తున్నాం. పెట్టి తినే సంస్కృతి పోయి, దోచుకుని తినే సంస్కృతి ప్రబలింది. ఇలాంటి లక్షణాలు గల వాతావరణంలో పిల్లలు పెరిగితే వారు భవిష్యత్తులో ఎలా తయారవుతారో వేరే చెప్పనక్కరలేదు. ఆకాశంలో విహరిస్తూ, నేలను తూలనాడడంలో ఔచిత్యం లేదు. నింగినంటే భవనాలకు కూడా నేలే ఆధారమన్న సత్యం విడవరాదు. మట్టిలో కలిసే శరీరాలకు మేలిమి రంగులు పూసి, మట్టి వాసనను అసహ్యించుకోవడం అత్యంత అసహ్యకరం. నేలవిడిచి సాము చేయడం మూర?త్వం. వృక్షం శాఖోపశాఖలుగా విస్తరించి, మహా వృక్షమైనా దాని వేళ్ళు మట్టిలోనే ఉంటాయన్న నిజం మరిస్తే ప్రమాదం. ఎవరు, ఎంత ఎత్తుకు ఎదిగినా, వారి చూపు భూమిపై కేంద్రీకరించక తప్పదు. ఆకాశం వైపు చూస్తూ నడిస్తే, నేలపై బోర్లాపడక తప్పదు. అప్పుడు కూడా నేలే ఆధారం. దారం లేని గాలి పటం నేలపై పడకతప్పదు. దీనిని బట్టి మనకు విషయం అర్థం కావాలి. వెలుగు నిచ్చిన దీపాన్ని ఆర్పేసి, ఎక్కించిన నిచ్చెనను కూలదోసి, అవహేళన చేయడం మూర?త్వం. గాలికి వంగిన చిన్న మొక్కను అలాగే వదిలేస్తే ఆ మొక్క పెరిగి వంకర టింకర చెట్టుగా తయారవుతుంది. వంగిన మొక్కను నిటారుగా నిలబెట్టడానికి చిన్నకర్రతో మొక్కను కట్టినట్టు, సద్గుణాలతో, మంచి మాటలతో పిల్లలకు చిన్నతనం నుండి విలువలను నేర్పితే పెద్దయ్యాక రుజుమార్గంలో పయనించే అవకాశమేర్పడుతుంది.

పిల్లలకు నీతికథలను వినిపించండి. మన పెంపకాలు ఎంత పటిష్టంగా ఉన్నా పెరిగి పెద్దయ్యాక మారిపోయేవారు కూడా ఉంటారు. మన ప్రభావం కంటే దుష్టుల ప్రభావం వారిపై అధికంగా ఉండడం, లొంగిపోయే బలహీనమైన మనస్తత్వం కలిగి ఉండడం దీనికి కారణం. వ్యక్తిత్వం బలంగా ఉండాలి. బంధాలను భారంగా భావించకూడదు. మారిపోయే మనస్తత్వాల వలన వ్యక్తిత్వం దెబ్బతింటుంది. చిన్నప్పటి నుండి మంచిగా పెరిగినా, పెరిగి పెద్దయ్యాక దుర్జనుల సాంగత్యంలో దుర్బోధలకు బానిసలై సద్గుణాలు కోల్పోవడం ఆరోగ్యానిచ్చే ఔషధాన్ని వదిలేసి, మత్తును కలిగించే మాదకద్రవ్యాల వెంటపడడం లాంటిది. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకుండా బాల్యంలోనే సద్గుణాలకు, వివేకానికి బలమైన పునాదులు పడాలి. నేల మీద నిలబడడమే కాదు, మాట మీద నిలబడడం కూడా నేర్పాలి.

### కెనరా బ్యాంక్ ఉద్యోగులు భళా

ప్రభుత్వ రంగంలోని కెనరా బ్యాంక్ ఉద్యోగులు డిపాజిట్ల సమీకరణలో భళా అనిపించుకున్నారు. డిపాజిట్ల వృద్ధి లేమితో సతమతమవుతున్న కెనరా బ్యాంకు చేపట్టిన వినూత్న కార్యక్రమంలో భాగంగా కేవలం 10 వారాల్లోనే రూ.16,700 కోట్లు సమీకరించారు. బ్యాంకులో పనిచేసే 82,000 మంది సిబ్బంది ఈ క్యాంపెయిన్‌లో పాల్గొని నిధుల సమీకరణ చేశారు. 2024 జనవరి 26న ప్రారంభమైన ఈ క్యాంపెయిన్‌లో తమ ఉద్యోగులు ఎంతో అంకితభావంతో పని చేశారని కెనరా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె సత్యనారాయణ రాజు తెలిపారు. కాసా లేదా రిటైల్ టర్మ్ డిపాజిట్ రూపంలో ఒక్కొక్కరూ రూ.10 లక్షలు తీసుకురావాలని కోరామన్నారు. కాసా బ్యాలెన్స్‌లలో కూడా స్థిరత్వం ఉన్నందున ఈ డ్రైవ్ మొత్తం వ్యాపారానికి సహాయపడిందని పేర్కొన్నారు. దీంతో కెనరా బ్యాంక్ బల్క్ డిపాజిట్లపై ఆధారపడటం కూడా తగ్గిందన్నారు.

### స్కైలాబ్ భయోత్పాతం

స్కైలాబ్...ఈ పేరు నేటి తరానికి అంతగా తెలియకపోవచ్చు. దాదాపు అర్థ శతాబ్ది క్రితం జనజీవనాన్ని అతలాకుతలం చేసిన సంఘటన. ప్రధానంగా తెలంగాణ అదీ ఉత్తర తెలంగాణ ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురిచేసిన నేపథ్యం. యాభై ఏళ్ల పైబడిన వారిని కదిలిస్తే ఈనాటికీ వెంటనే గుర్తుకు వచ్చి, ఆనాటి తీవ్ర భయాందోళనల పరిస్థితులను కళ్ళకు కట్టినట్లు వివరించే అరుదైన సంఘ టనల అపురూప అపూర్వ దృశ్యం. అంతరిక్షంలో మానవులచే నిర్మించిన పరిశోధనా ఉపగ్రహం లాంటి పరికరాల నిర్మిత అతిపెద్ద కేంద్రాన్ని స్కైలాబ్ అంటారు. భూమి గురుత్వాకర్షణ శక్తిని ఛేదించి మొదటి కృత్రిమ ఉపగ్రహం స్పుత్నిక్-1ని 1957-అక్టోబర్‌లో అప్పటి సోవియట్ యూనియన్ పంపించడంతో అంతరిక్ష పరిశోధనలు వేగం పుంజుకు న్నాయి.

### ఈ ఏడాది రూ.1.34 లక్ష కోట్ల
### ఆదాయం లక్ష్యంగా పని చేయాలి

-మొదటిపేజీ తరువాయి

ఇవ్వాలని చెప్పారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, గనులు, అటవీ.. ఇలా అన్ని రకాల ఆదాయాలు కలిపి 2025%-%26 సంవత్సరానికి రాష్ట్ర సొంత ఆదాయం రూ.1,34,208 కోట్లు ఆర్జించాలని లక్ష్యం పెట్టుకున్నారు. ఇది గత ఏడాది కన్నా 29 శాతం అధికం. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి మే 11 వరకు వాణిజ్య పన్నులు, అటవీ ఆదాయంలో తగ్గుదల కనిపించగా, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ నుంచి అనూహ్యంగా ఆదాయం పెరిగింది. అటు, ఈ ఆర్థిక సంవత్సరం మే 11 వరకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆదాయం గతేడాది కన్నా 26 శాతం తగ్గింది. 2024%-%25లో ఇదే కాలానికి కేంద్రం నుంచి రూ.17,170 కోట్లు రాగా... ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.12,717 కోట్లు మాత్రమే వచ్చింది అని అధికారులు వివరించారు.

### మురళీ నాయక్ త్యాగానికి దేశం రుణపడి ఉంది




-మొదటిపేజీ తరువాయి

ఇచ్చే సంప్రదాయం తమ ప్రభుత్వం ప్రారంభించింది. టీడీపీ కూటమి ప్రభుత్వం ఇదే విధానం కొనసాగిస్తోంది. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున రూ. 25 లక్షల రూపాయల ఆర్థిక సాయం జవాన్ కుటుంబానికి అందిస్తాం. దేశం కోసం పోరాడుతూ, మురళీనాయక్ వీరమరణం పొందారు.. మురళీ చేసిన త్యాగానికి దేశం రుణపడి ఉంది మురళీ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నా. మురళీ కుటుంబానికి వైయస్ఆర్‌సీపీ అండగా ఉంటుంది" అని వైయస్ జగన్ అన్నారు.

## జ్ఞాననదిలో ముక్తిస్నానం

భారతీయ సంస్కృతి నదుల చుట్టూ పరిమళించింది. ప్రతి నది మన ఆధ్యాత్మిక జీవనశైలిలో ఓ జీవిత దేవత. అయితే వాటిలో సరస్వతీకి అత్యంత ప్రాముఖ్యత ఉంది. ఇది కేవలం జలసంధి కాదు. ఇది జ్ఞానానికి, విద్యకు, సంస్కృతికి ప్రాతినిధ్యంగా నిలిచిన ఆధ్యాత్మిక ప్రవాహం. వేదకాలం నుంచే సరస్వతీ నదికి ఉన్న గౌరవం అపారమైనది. ఋగ్వేదంలో ఈ నదిని "సప్తథీ సిందుమాతా"గా వర్ణించి, వేదవిద్యలకు మూలంగా, వాక్దేవతగా ప్రతిష్ఠించారు. సరస్వతీ అనే పదం తన పేరులోనే ప్రవాహాన్ని, చైతన్యాన్ని వ్యక్త పరుస్తుంది. వాక్సిద్ధిని ప్రసాదించే శక్తిగా సరస్వతీ మనం పూజించే దేవతగా మారింది. పుష్కరాల పునర్విన్యాసం గ్రహచారాల ఆధారంగా నిర్ణయించ బడుతుంది. గురుగ్రహం మిథునరాశిలో ప్రవేశించినప్పుడే సరస్వతీ నదికి పుష్కరాలు వస్తాయి. ఇది ప్రతి 12 సంవత్సరాల కోసారి సంభవించే మహా పుణ్యకాలం. ఈ ఏడాది పుష్కరాలు మే 15న ప్రారంభమవుతున్నాయి. తొలి 12 రోజులు అధిక పవిత్రమైన ఘట్టంగా భావించ బడతాయి. భక్తులు ఈ కాలంలో నదీ తీరాలకు పోటెత్తి, స్నానం, తర్పణం, దానధర్మాలతో సత్యాన్వేషణ సాగిస్తారు. ఇక భౌగోళికంగా సరస్వతీ నది భూమిపై కనిపించని 'అదృశ్య ప్రవాహం'. శాస్త్రవేత్తలు ఉపగ్రహ చిత్రాల ద్వారా పాకిస్తాన్ హక్రా నది, రాజస్థాన్, హర్యానా ప్రాంతాల్లో ప్రాచీన ప్రవాహ మార్గాలను గుర్తించారు. భూగర్భజల అధ్యయనాల ద్వారా ఈ నది గతంలో హిమాలయాల నుంచి ప్రవహించిన ఘన జలసంధిగా తేలింది. ఇది సింధూ సరస్వతీ నాగరికతకు మూలాధారమైంది. 1980లలో ఇస్రో చేసిన అధ్యయనాలు ఈ నదికి ఆధారిత వాస్తవాలను వెలికి తీశాయి. ఇది భగీరథ ప్రయత్నంతో మళ్ళీ జల రూపాన్ని సంతరించుకునే ఆశాజ్యోతి కూడా. పురాణ పరంపరల్లో సరస్వతీకి గొప్ప స్థానం ఉంది. బ్రహ్మ తన మనస్సులో కల్పించిన ఈ నది త్రిమూర్తుల ఆదేశంతో భూగర్భంలోకి వెళ్లిందన్న కథలు ప్రసిద్ధమైనవి. గంగ, యమునలతో తులన చేస్తూ తన శ్రేష్ఠతను ప్రదర్శించిన సరస్వతీకి గర్వం వచ్చిందని, దానిని తొలగించేందుకు భూగర్భ ప్రవాహంగా మార్చినట్టు పురాణ గాథలు చెబుతాయి. అయినా సరస్వతీ నది అంతర్భాగంగా, త్రివేణీ సంగమంలో భగ్న ప్రవాహంగా ప్రవహిస్తూనే ఉంది. ప్రయాగ్, మానా గ్రామం, కాళేశ్వరం వంటి ప్రాంతాల్లో సరస్వతీ సంధి ప్రాచీన ధార్మిక స్థలాలుగా నిలిచాయి. ఈసారి పుష్కరాల ప్రధాన ఘట్టాలు ఉత్తర భారతంలో జరుగు తున్నాయి. మానా గ్రామం నుంచి బద్రినాథ్ దాకా, హరిద్వార్ నుంచి కురుక్షేత్ర, పుష్కర, ప్రయాగ్ వరకు, దక్షిణాన కాళేశ్వరంలో పుష్కరాల వేడి కనిపిస్తోంది. భక్తులు సరస్వతీ తీరాలకు చేరి స్నానాలు, తర్పణాలు, పూజలు ఆచరిస్తారు. దక్షిణ భారతదేశం లోనూ కాళేశ్వరం సరస్వతీ పుష్కర ఘట్టాలు సందడి చేయ నున్నాయి. ఇక్కడ గోదావరికి సరస్వతీ ప్రతిరూపంగా పూజలు నిర్వహించడం విశేషం. విద్యకు ప్రతీకగా సరస్వతీని సేవించే గుడుల వద్ద వేడుకలు నిర్వహిస్తున్నారు. కేరళ, తమిళనాడులోనూ తీరాల పట్ల భక్తి, అభిమానం కనబడుతోంది. పుష్కరాలు కేవలం జలస్నానం అనుభూతి మాత్రమే కాదు. ఇది ఒక ఆధ్యాత్మిక దిశానిర్దేశం. భక్తులు పుణ్యకాలంలో నదీతీరాలకు చేరి వేద పారాయణాలు, సామూహిక పూజలు, దానధర్మాలు నిర్వహిస్తారు. పుష్కర స్నానం ద్వారా శరీర శుద్ధితో పాటు ఆత్మ శుద్ధి కోరుతారు. పితృదేవతలకు తర్పణం చేస్తూ పరమశాంతిని పొందాలనే ఆశయం ఉన్నది. పురాణాల్లో దశరథుడు పుష్కర స్నానంతో పాప విమోచన పొందినట్లు రామాయణం పేర్కొంటుంది. ఇదే భావన జనాల్లో విశ్వాసంగా స్థిరపడింది.ఈ పుష్కరాల సమయంలో విద్యా సంస్థలు, వేద పాఠశాలలు, గురుకులాలు విశిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. విద్యార్థులు గురువులతో కలిసి సరస్వతీ హోమాలు చేస్తూ జ్ఞానార్జనంలో నూతన ఉత్సాహాన్ని పొందుతున్నారు. ఈ కాలంలో స్వచ్ఛ సేవా కార్యక్రమాలు, ఆహార దానాలు, అనాథాశ్రమాల సేవలు భక్తుల చేతులారా జరుగు తున్నాయి. ఇది భక్తిని అనుభూతిగా, సేవగా, సమానత్వంగా మలిచే సంధి. ఈ సందర్భం మనకు వేద పరిణతిని గుర్తుచేస్తుంది.

### కిమ్స్ హాస్పిటల్స్
### లాభం రూ 106 కోట్లు

కృష్ణా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లిమిటెడ్ (కిమ్స్ హాస్పిటల్స్).. గడచిన ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన చివరి త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ.801 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.106 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఆదాయం రూ.637 కోట్లుగా ఉండగా లాభం రూ.72 కోట్లుగా ఉంది. మార్చితో ముగిసిన పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను రూ.3,067 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.415 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరం అన్ని రకాలుగా బాగుందని, కేరళలో కొత్త హాస్పిటల్‌ను ప్రారంభించటంతో పాటు వివిధ ప్రాంతాల్లో కొత్త యూనిట్లను అందుబాటులోకి తీసుకురావటం ఎంతగానో కలిసి వచ్చిందని కిమ్స్ హాస్పిటల్స్ సీఎండీ బీ భాస్కర్ రావు తెలిపారు. కాగా ఈ ఏడాది ఏప్రిల్‌లో మహారాష్ట్రలోని థానేలో కొత్త హాస్పిటల్‌ను ప్రారంభించగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో బెంగళూరులో రెండు కొత్త యూనిట్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు.

## ఏపీ రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మెన్ గా

# టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్

ఘనంగా సత్కరించిన గౌస్ మోద్దిన్




**అంకుశం న్యూస్ అనంతపురం మే 13:** తెలుగుదేశం పార్టీ విధేయులకు ఎప్పుడు అండగా ఉంటుందని మరోసారి రుజువైందని మాజీ గ్రంథాలయ చైర్మన్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిరాయితీ గౌస్ మోద్దిన్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ వెంకట శివుడు యాదవ్ ఎన్నికపై గౌస్ మోద్దిన్ హర్షం వ్యక్తం చేశారు. నేడు టిడిపి జిల్లా పార్టీ కార్యాలయం నందు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న మరియు టిడిపి నాయకులతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గౌస్ మోద్దిన్ మాట్లాడుతూ వెంకట శివుడు యాదవ్ గత 20 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో ఉన్నారన్నారు. గుంతకల్ కు చెందిన వెంకట శివుడు యాదవ్ టిడిపి పార్టీలో సామాన్య కార్యకర్త స్థాయి నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో జిల్లా అధ్యక్షుడు స్థాయికి ఎదిగారన్నారు. 2024 ఎన్నికల సమయంలో జిల్లా అధ్యక్షుడుగా నియమిపబడ్డ వెంకట శివుడు యాదవ్ జిల్లాలో అందర్నీ సమన్వయం చేసుకుంటూ పార్టీ గెలుపుకు కృషి చేశారన్నారు. వెంకట శివుడు యాదవ్ విధేయతకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మెన్ ప్రకటించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బుల్లె రామకృష్ణ, పప్పూరు లక్ష్మీనారాయణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రాంతంలో

# సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు చేయాలి

- పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి
- ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచే డోర్ టు డోర్ తడి, పొడి చెత్త సేకరణ పనులు జరగాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,
- అనంతపురం నగరంలోని నిర్మలానంద నగర్ లో పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..





**అంకుశం న్యూస్అనంతపురం, మే 13:** అనంతపురం కార్పొరేషన్ పరిధిలోనిపట్టణ ప్రాంతంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు చేయడం జరుగుతుందని, ఇందుకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని నిర్మలానంద నగర్ పరిధిలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నిషేధం అమలు చేయనున్న నేపథ్యంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను ప్రజలెవరు ఉపయోగించరాదన్నారు. పట్టణ ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి డోర్ టు డోర్ తడి, పొడి చెత్త సేకరణ జరగాలని ఆదేశించారు. అలాగే కమర్షియల్ ఏరియా నందు ప్రతిరోజు చెత్తను తొలగించే విధంగా చూడాలని, నగరంలోని శానిటేషన్ సెక్రటరీలు సెట్స్ ( వాకి టాకీ) ఉపయోగించాలని, ప్రతి 350 ఇండ్లకు చెత్తను సేకరించుటకు ఒకమైక్రో పాకెట్ అటెండర్, 2 వర్కర్లు ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ పారిశుద్ధ తనిఖీల్లో భాగంగా ప్లాస్టిక్ చెత్త తొలగించుటకు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు, వార్డులో ఎంతమంది శానిటేషన్ వర్కర్లు పనిచేస్తున్నరు, గృహాల నందు చెత్తను సేకరించుటకు ఏ సమయం నుండి ఏ సమయం లోపల గృహాలలో చెత్తను సేకరించుటకు సానిటేషన్ వర్కర్లు అందుబాటులో ఉంటున్నారు, దుకాణదారులు ప్లాస్టిక్ మరియు చెత్తను దుకాణం ఎదుట రోడ్డుపై వేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు, తదితర విషయాలను వార్డు సెక్రటరీ, ఎమ్మెచ్ఓ, మున్సిపల్ కమిషనర్లను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

అనంతపురం నగరంలోని దుకాణదారులకు తడి చెత్త, పొడి చెత్తకు వేరువేరుగా ఉండేటట్లు దుకాణం వద్ద డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయాలని, అలాగే షాపుకు వచ్చు వినియోగదారులు వాటిని ఉపయోగించుకోవాలన్నారు. అలా కాకుండా షాపు ఎదురుగా చెత్తను వేసినచో దుకాణదారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆ విధంగా షాపు యజమానులకు తెలియజేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. ఆ విధంగా ఏర్పాటు చేసుకోవాలని అక్కడే ఉన్న దుకాణదారునికి తెలియజేశారు. ఇది మొదటిసారి కావడంతో మీకు తెలియజేయడం జరుగుతున్నదని, ఇలాగే రాబోయే రోజుల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అక్కడ ఉన్న దుకాణదారునికి తెలియజేశారు. అలాగే దుకాణదారులు దుకాణానికి పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ ఇతరత్రా చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని దుకాణదారునికి తెలియజేశారు. సచివాలయం వారీగా ఎన్ని గృహాలు ఉన్నాయి, అందులో ఎంతమంది శానిటేషన్ వర్కర్స్ ఉన్నారు, నివేదికలు వెంటనే తయారుచేసి ఇవ్వాలని, శానిటేషన్ వర్కర్లు తక్కువ ఉన్నచోట కొత్తవారిని నియమించేందుకు మున్సిపల్ సమావేశం నందు నిర్ణయం తీసుకొని నివేదకలు సమర్పించాలని దానిపై సిడిఎంఏ గారితో మాట్లాడి త్వరితగతిన ఏర్పాటు చేసినందుకు కృషి చేస్తామన్నారు. అలాగే నిర్మలానంద నగర్ కాలనీలో నివాసం ఉంటున్న రేఖ అనే మహిళ ఇంటికి చెత్తను సేకరించేందుకు శానిటేషన్ వర్కర్లు ప్రతిరోజు వస్తున్నారా, ఏ టైంకి వస్తారని అడిగారు. దానికి సమాధానంగా ప్రతిరోజు వస్తారని, ఎనిమిది నుండి తొమ్మిది గంటల మధ్యలో రావడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కి ఆమె తెలియజేశారు. అలాగే మీరందరూ తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా ఉంచాలని వారికి తెలిపారు.ఒక ట్రాక్టర్ ఒక రోజుకు దాదాపు 1,200 ఇండ్ల వరకు తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించడం జరుగుతుందని కమిషనర్ జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శానిటేషన్ పనులు చేస్తున్న వర్కర్ కు చేతికి గాయం కావడం గమనించి వారికి మందులు వేసుకోవాలని సూచించి అలాగే శానిటేషన్ పనులు చేస్తున్న వారికి గ్లౌజస్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, ఎస్సీ కార్పొరేషన్ చంద్రశేఖర్, మున్సిపల్ మెడికల్ ఆఫీసర్ బిఎల్ నరసింహా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షకీల్, శానిటేషన్ సెక్రటరీ తోసిఫ్ శర్మస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన

# అయ్యప్ప ఆలయం లో హెూమాలు..

గురు స్వామి పి. జె. విజయ్ కుమార్



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 13:** పట్టణములోని శివానగర్లో ఈనెల 10వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహాకుంభాభిషేక మహెూత్సవ వేడుకలు అత్యంత వైభవంగా దేవాలయ నిర్మాణ వ్యవస్థాపకులు గురు స్వామి పి. జె.విజయ్ కుమార్, కీర్తిశేషులు కలవల నాగరాజు కుటుంబ సభ్యులు, బండ్లపల్లి వెంకట జయప్రకాష్, అయ్యప్ప స్వామి భక్తాదుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నాలుగవ రోజు ఉదయము, సాయంత్రము కలసస్థాపనతోపాటు ఆవాహిత దేవత, పురుష సూక్త పునరచ్చరణ, ఉదకశాంతి అయ్యప్ప సహస్రనామార్చన, పూర్ణాహుతి, మంత్రపుష్పము, షాయదివాసము, వేద స్వస్తి తదితర హెూమాలు వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ అర్చకులు నిర్వహించారు. అత్యంత వైభవంగా జరుగుతున్న ఈ కార్యక్రమాలకు పట్టణ ప్రముఖులతో పాటు, ప్రజలు, అయ్యప్ప మాలధారణ భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు కూడా నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా పవమాన, మహా సుదర్శన హెూమాలు నిర్వహించిన తీరు భక్తాదులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

తదుపరి కంచి పీఠాధిపతి విరుపాక్షి విద్యారణ్య భారతి స్వామీజీ ఈ కార్యక్రమాల కు ముఖ్యఅతిథిగా విచ్చేసి కలస స్థాపనలో పాల్గొని, దేవాలయ నిర్మాణ విషయంలో తగు మార్గదర్శకాలను, సందేశాలను ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అయ్యప్ప మాల ధారణ భక్తాదులు, దేవాలయ నిర్మాణ వ్యవస్థాపకులు చేస్తున్నటువంటి ఈ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రారంభోత్సవ వేడుకలను కన్నులారా చూసి వారిని అభినందించి తమ ఆశీస్సులను అందజేశారు. హిందూ ధర్మం యొక్క గొప్పతనాన్ని ప్రతి ఒక్కరూ చాటాలని, హిందూ ధర్మాన్ని పాటించకపోవడం వల్ల ప్రజలు ఏ విధంగా నష్టపోతారు అన్న విషయాలను కూడా తెలియజేయాలని తెలిపారు. స్వామీజీ వివిధ హెూమాలలో, ధ్వజ సంభాస్థాపనలో, విగ్రహ స్థాపనలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ వ్యవస్థాపకులు గురు స్వామి విజయకుమార్, కీర్తిశేషులు కలవల నాగరాజు కుటుంబ సభ్యులు, బండ్లపల్లి వెంకట జయప్రకాష్ తోపాటు అధిక సంఖ్యలో అయ్యప్ప మాలధారణ భక్తాదులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్యం విజయవంతం




**అంకుశం న్యూస్ ధర్మవరం మే 13:** మంగళవారం ధర్మవరం రోటరీ క్లబ్ ధర్మవరం వారు శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు వారి రెండు బస్సుల యందు112 మందిని కంటిశస్త్ర చికిత్స కై పంపించడం జరిగినది అని ధర్మవరం రోటరీ క్లబ్ నిర్వాహకులు బత్తలపల్లి జయసింహా తెలిపారు.

## భారత సైనికులకు దైవ ఆశీస్సులు ఉండాలని పూజలు నిర్వహించిన రాష్ట్ర జనసేన పార్టీ నాయకుడు.



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 13:** ఇటీవల భారతదేశంలో పాకిస్తాన్ వారు అక్రమంగా యుద్ధాలను చేస్తూ, భారత సైనికులను పొట్టన పెట్టుకున్నారు. దీంతో ఇకనుంచి పాకిస్తాన్తో యుద్ధం చేసే భారత సైనికులకు భగవంతుని ఆశీస్సులు, దైవ బలం ఉండాలని కోరుతూ ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన కుక్కే సుబ్రమణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షులు వరుణ్ తో కలిసి పూజలు నిర్వహించారు. ప్రధానమంత్రి యుద్ధ విషయంలో తీసుకునే నిర్ణయానికి మా పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ధర్మవరం శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్బంగా మజ్జిగ పంపిణీ



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 13:** ధర్మవరం శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్బంగా నేసే పేట శ్రీ శమీ నారాయణ స్వామి ఆలయం వద్ద 15 వార్డు టీడీపీ చేనేత నాయకులు పల్లెం కృష్ణ ఆధ్వర్యంలో పలువురు కి మంగళవారం మజ్జిగ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం ప్రశంసలు పొందినది.

## ఆదికవి నన్నయ యూనివర్సిటీ మూడో సెమిస్టర్ ఫలితాలలో జిబిఆర్ డిగ్రీ విద్యార్థులు హవా








**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 13:** ఇటీవల విడుదలైన ఆదికవి నన్నయ యూనివర్సిటీ యూజీ మూడవ సెమిస్టర్ ఫలితాలలో జిబిఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ యొక్క ప్రతిభను చాటినారు బీకాం కంప్యూటర్స్ ఆనర్స్ విభాగంలో జి జాహ్నవి లక్ష్మి 9.46 ఎస్జిపిఏ, వివిఆర్ఎల్ శిరీష 9.33, జి లక్ష్మీ సుప్రియ 8.92 బీఎస్సీ కంప్యూటర్స్ ఆనర్స్ విభాగంలో ఐపీఎల్ అనిత దేవి 9.42 ఏ ఆర్ గాయత్రి 9.13 ఎం లావణ్య 8.92 బీఎస్సీ జువాలజీ ఆనర్స్ విభాగంలో కే ధనలక్ష్మి 9.25 ఆర్ శ్రీ లక్ష్మీ దుర్గ 9.13 బి కవిత 8.67 బీసీఏ ఆనర్స్ విభాగంలో ఎస్ హర్షిత 9.00 ఎస్ ఇందు 8.75 సిహెచ్ వెంకటలక్ష్మి 8.67 ఎస్ కాజల్ 8.67 ఎస్ జి పి ఎల్ సాధించినారు. యూనివర్సిటీలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు అందర్నీ సెక్రటరీ కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి కొండబాబు తన యొక్క అభినందనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిబిఆర్ విద్యాసంస్థల డైరెక్టర్లు బి రత్నారెడ్డి, డివిఆర్ఏ పాపిరెడ్డి, కె హరినాథ్ రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ పి అబ్బాయి రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి ఆర్ ఎల్ స్వామి లు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసినారు.

## భక్తాదుల నడుమ ఘనంగా జరిగిన దేవతా ఉద్వాసన.

ఆలయ ఈవో వెంకటేశులు, అడ హక్ కమిటీ చైర్మన్ చెన్నంశెట్టి జగదీశ్వర ప్రసాద్.



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 13:** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మి చెన్నకేశవ ఆలయం వారి బ్రహ్మోత్సవ వేడుకలు 10వ రోజు దాతలు, భక్తాదులు, ఆలయ ఈవోబి ఆర్ వెంకటేశులు, అడహక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం దేవతా ఉద్వాసన కార్యక్రమాన్ని అర్చకులు కోనేరాచార్యులు, మకరందబాబు ,చక్రధర్ లు వేదమంత్రాలు ,మంగళ వాయిద్యాలయం ప్రత్యేక అర్చనలు, పూజలు ఉత్సవ విగ్రహాలకు చక్కటి అలంకరణ గావించారు. దేవతా ఉద్వాసన కార్యక్రమానికి ఉభయ దాతలుగా వ్యవహరించిన మాగలూరు జగన్మోహన్ గుప్తా, ఎం. గంగాధర్ గుప్తా, ఎం. సురేష్ బాబు లు వ్యవహరించారు. వారి పేరిటన ప్రత్యేక పూజలను నిర్వహించారు. తదుపరి వారిని చైర్మన్ ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం అర్చకులు మాట్లాడుతూ 9వ రోజు చెన్నకేశవ స్వామి వారికి దేవత ఉద్వాసన కార్యక్రమంలో భాగంగా బ్రహ్మోత్సవాలకు హాసీనులైన బ్రహ్మ, పరమేశ్వరులు ఇంద్రాది అష్ట దిక్పాలకులకు తాంబూలాలతో సత్కరించి, వారి, వారి యధా లోకాలకు సాగనంపడే దేవతా ఉద్వాసన కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యము అని తెలిపారు. ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి గరుత్మంతుని చిత్రపటంతో దేవతలను సాగనంపడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలతో పాటు పట్టణ పుర ప్రముఖులు, ఆలయ సిబ్బంది రామశాస్త్రి, మల్లికార్జున, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.